కథ

# కాలం కాటేసింది

'నన్ను కాలం కాటు వేసింది!

కాలాన్ని నా చేతిలో బంధించాను!

మనుషుల్ని, యీ గ్రామ ప్రజల్ని నా గుప్పిటలో బంధించాను! సమస్త నక్షత్ర మండలం ధృవ మండలం మీద ఆధారపడినట్లు- నా ధనలక్ష్మిని చూసి ప్రతి మనిషీ నా పిడికిలిలో యిరుక్కుపోయాడు! నా మీద ఆధారపడ్డాడు!

కాని యీ రోజు - నా ఇంద్రియ పటుత్వమేది? కామక్రోధాదులు నా నుండి దూరంగా పారిపోయాయేం? అశేష ప్రజానీకాన్ని గడగడలాడించిన నా నోరు వంకర తిరిగి మూగపోయిందేం? మంచంలో నుండి లేవలేనే?

ప్రతి వెధవ నన్ను సామభూతిగా పలకరిస్తాడు. కాని వాళ్ళ కళ్ళల్లో స్పష్టంగా కన్పిస్తున్న భావాలు!- "ఒరేయి పురుషోత్తం నీ రోగం బాగా కుదిరిందిరా! ఆ మంచంలోనే పడుండి, కుక్కచావు కోరుకో"! నోటితో మాట్లాడుతూ నొసలుతో వెక్కిరిస్తున్నారు!'

లోలోపల కుళ్ళిపోతున్నాడు ఆవూరి పెద్దమనిషిగా యిన్నేళ్ళు చలామణి అయిన పురుషోత్తం!

* * *

"ఒరేయి సుబ్బా! కామం తీవ్రం, మధ్యమం మందం - అన్నారు గదా! నాకు అరవయి దాటినా తీవ్రంగానే వుందిరా, కారణం ఏమంటావు?" పగలబడినవ్వాడు పురుషోత్తం. ఆ మాటలకు అర్థం తెలియక పోయినా, దొరగారు నవ్వుతున్నారని, తనూ పగలబడి నవ్వాడు పెద్ద పాలేరు సుబ్బడు. ఏందుకైనా మంచిదని పొగిడాడు కామందుని! "మీ అదృష్టం యారికుందండీ యీ జిల్లాలో! మీ పేరు చెపితే పసి పిల్లలు నిద్రపోరు! పశువులు పారిపోతాయి."

ఇంతలోనే అందుకున్నాడు ఆ గ్రామ సర్పంచ్ - కొత్త చదువుకున్న వాడు "అయ్యా పురుషోత్తంగారూ! మీ సత్తా, మీ చేవ, మీ చురుకు యీ కాలం కుర్రాళ్ళకు్కూడా లేదండీ! సింగిల్ 'టీ' యిద్దరు తాగుతారు! మైలు దూరం నడవలేరు, మానెడన్నం తినా లేరు! ఈ వయసులో ప్రతి రోజూ కోడిని పూర్తిగా తింటారు గదా! అరిగించు కుంటారు గదా! మీక్కాకపోతే కోరిక ఎవరికుంటుందండీ? డబ్బు, దమ్ము మీ దగ్గిరున్నాయి! భార్య పోతే ఎవరన్నా ఓ 'చిలక'ని చేరదీస్తారు! మీరో!? బస్తీలో 'చిలకల పందిరి' ఏర్పాటు చేసుకున్నారు గదా!" ఆ మాటలకి మళ్ళీ పగలబడి నవ్వాడు పురుషోత్తం; అతన్ని ఆశ్రయించి బతుకుతున్న వ్యక్తులందరూ పెద్దగా నవ్వారు!

ఆ గ్రామంలో రెండే మేడలు!

ఒకటి పురుషోత్తానిది!

ఇంకో మేడ రాఘవయ్యది!

పురుషోత్తం మేడ అమితాబ్ బచ్చన్‌లా! రాఘవయ్య మేడ జయభాదురిలా వుంటాయి!

వెడల్పు, ఎత్తూ, అందం, అంతస్తుల్లో "సరిలేరు నాకెవ్వరూ" అంటూ ఠీవిగా నిలబడింది పురుషోత్తం మేడ!

కాని రాఘవయ్యని చూస్తే కడుపు మంట పురుషోత్తానికి. కారణం రాఘవయ్యకు నలుగురు కొడుకులు. నలుగురుకీ మంచి చదువులు, మంచి వుద్యోగాలు. కొద్దిపాటి పొలంతో, స్వయంగా వ్యవసాయం చేసుకుంటూ, మంచివాడని పేరు తెచ్చుకున్నాడు. పైగా ఒక్కవాడూ డబ్బు యిబ్బందని పురుషోత్తాన్ని యాచించ లేదు. పులి మీద పుట్రలా రాఘవయ్య రెండో కొడుకు డాక్టరుగా ఆ గ్రామంలోనే ప్రాక్టీసు పెట్టాడు. మంచి వైద్యుడని అందరూ చెప్పుకుంటున్నారు. చుట్టుపక్క గ్రామాల నుండి కూడా అశేష జనం వస్తున్నారు. పురుషోత్తం అసూయతో దహించుకు పోతున్నాడు.

రాత్రిళ్ళు నిద్ర పట్టడం లేదు! ఒక్క మగ నలుసు లేదే!' అన్న విచారం గుండెను తొలిచేస్తోంది! ఇప్పుడు - ఇన్నేళ్ళకి! 'ఎట్లా పుడతాడురా నీకు మగ పిల్లాడు! చేతులు కాలాక ఆకులు పట్టుకుంటావా యిప్పు! ఏనాడన్నా భార్య ముఖం చూశావా? కొండంత ఆస్తి తెచ్చిందని, పెళ్ళయిన కొత్తలో ఒక నెల రోజులు బాగా చూశావు! కాంతామణి కడుపున పడింది. అంతే భార్య బతికుందని మర్చిపోయావు. ఏనాడన్నా ప్రేమగా పలకరిస్తే 'ఛీ ఛీ- నీ ముఖం నాకు చూపించక! తాడు బొంగరంలాగా వణవణలాడ్తావు! నీ చేత్తో అన్నం పెడితే నాకు సయించదు... 'రంగీ అన్నం వడ్డించవే' అంటూ పని మనిషితోనే అన్ని పనులూ చేయించుకున్నావు! మహా వ్యాధితో మంచం పట్టి యిల్లాలు మట్టిలో కలిసిపోయింది నీ కారణంగానే గదా!' అంతరాత్మ చీవాట్లు పెట్టేది పురుషోత్తాన్ని.

పట్టరాని ఆనందం కల్గినా, పట్టరాని విచారం కల్గినా మనిషి తోటి మనిషితో పంచుకోవాల్సిందే! ఆ పనే చేశాడు పురుషోత్తం. రకరకాల సలహాలు యిచ్చారు ఆశ్రితులు.

"మళ్ళీ పెళ్ళి చేసుకోండి, పిల్లలు పుడతారు!"

"పెళ్ళికెదిగిన కూతురుంది! ఇప్పుడు పెళ్ళేమిటి?"

"మంచి అబ్బాయిని చూసి పెంచుకోండి- మీ వంశం నిలబడ్తుంది! మీ



## పోలీసు-కుక్క



ఓ కుక్క ఊరకే మొరుగుతుండడం చూసి ఎస్సై అడిగాడు తనతోటి కానిస్టేబుల్‌ని —

"కానిస్టేబుల్! ఆ కుక్క అలా మొరగడానికి కారణం ఏమయ్యుంటుందంటావ్?"

"ఆర్నెల్ల క్రితం ఆ ఇంట్లో దొంగలు పడ్డారండి" వినయంగా చెప్పాడు కానిస్టేబుల్

-ఎ.వి.ఆర్. ప్రసాద్, నెల్లూరు



డాక్టరయితే మన గ్రామంలోనే ప్రాక్టీసు పెట్టాలి!

* * *

చదువు లేకపోయినా చక్కదనం వుంది.

సంస్కారం లేకపోయినా శరీర సౌష్టవం వుంది. ధనం లేకపోయినా దుర్మదాంధత వుంది. ప్లీడర్ కాకపోయినా లీడింగు లాయరులా వాదించి, అవతలి వ్యక్తిని నిలబెట్టే శక్తి వుంది. అతను యెవరు? అతనే ఆనందరావు. అన్ని జిల్లాలలోనూ జన ద్రోహం, పర వంచన, ఆత్మవంచన చేసి బతుకుతున్న ఆనందరావు కృష్ణాజిల్లా కొచ్చి పడ్డాడు. ఈసారి పెద్ద వల వేయాలి. పెద్ద చేపను పట్టాలి. దరిద్రాన్ని దరిదాపులకు రాకుండా వెయ్యాలి!' ఆనందరావు బుర్రకి అమోఘంగా పదును పెడుతున్నాడు. 'కమల తన మోజులో యిరుక్కోబట్టే కూడూ, గుడ్డా లోటు లేకుండా వెడుతోంది... కమల కొడుకులు పెద్దవాళ్ళయిన తరువాత తనని గెంటేస్తే......' ఆనందరావు ఒక అమాయకురాలిని మోసం చేశాడు గతంలో. ఆ అమ్మాయి తండ్రి చాలా మంచివాడని పేరు. అయినా - ఆనందరావుని జుట్టు పట్టి ఎడా- పెడా వాయించి, "ఎవడి చావు వల్ల కష్టాలీడేరుతాయో, జనం ఉప్పొంగుతారో, వాడి చావుకి మనం దోహదం చేయటం మంచిది! చచ్చేదాకా కొట్టండిరా" అని కొడుకులికి చెప్పాడు! చావు తప్పి కన్ను లొట్టపోయింది ఆ వాడు.

* * *

పురుషోత్తం కూతురు కాంతామణి! అన్ని ఎరువులూ వేసి పెంచిన కలుపు మొక్కలా తయారయింది. ఒడ్డు వుంది గాని పొడుగు లేదు. వంపులు, సొంపులు, వయ్యారాలు వణికి, ఆమడ దూరం పారిపోయాయి! పైగా కాంతామణికి పొట్ట పొడిస్తే అక్షరమ్ముక్క రాదు!

తానెంతో జగమంత అనుకునే పురుషోత్తం తన కూతురిని బయటికి పంపించి చదివించటానికి భయపడ్డాడు. ప్రతి మగవాడూ దుర్మార్గుడే అతని దృష్టిలో ఏ పంతులమ్మా పురుషోత్తం యింటికి రావటానికి సాహసించలేదు!

పురుషోత్తం డీలాపడ్డాడు. తన లక్షల డబ్బు చూసి, వెండి బంగారాలు చూసి కాంతామణి కోసం క్యూలో నిలబడతారనుకొన్నాడు. ఇప్పటికి మూట పది సంబంధాలు తప్పిపోయాయి. కొంత మంది పిల్ల నచ్చక!

కొంతమంది చదువు లేదని!!

కొంతమంది ఆస్తి ముందుగా తమ పేరు పెడితే చేసుకుంటామని!

## అత్తోట విజయలక్ష్మి

కొంతమంది ఇల్లరికానికి వుండం అన్నారు!!

అన్నీ కుదిరితే ఆ వంశంలో మగ పిల్లలు తక్కువ అని పురుషోత్తం వదులుకున్నాడు. పురుషోత్తానికి యింకో భయం పట్టుకుంది. కావాలని వూళ్ళో వాళ్ళే సంబంధాలు చెడగొడుతున్నారని, ముఖ్యంగా రాఘవయ్య మీద మరీ మండిపోతున్నాడు! ఈసారి రెండో కంటి కోరికా తీరుతుంది!''

"కనంది బిడ్డలవుతారా? కట్టింది బట్టలవుతాయా? ఆస్తి కోసం నన్ను చంపినా చంపుతాడు! వద్దు!'' పురుషోత్తానికే ఒక ఆలోచన వచ్చింది!

కూతురు కాంతామణికి పాతిక నిండాయి.'పెళ్ళి చేస్తే అమ్మాయికి మగ పిల్లలు పుడతారు. అందులో ఒకడిని దత్తత చేసుకుంటాం. సొమ్ములో సొమ్మంటుంది..'అందరూ కూడా ఏకీభవించారు. మంచి సంబంధం చూడమన్నాడు.

షరతులు కొన్ని విధించాడు!

పెళ్ళికొడుకు బాగా చదువుకోవాలి!

అందంగా వుండాలి!

అతని వంశంలో మగ పిల్లల పుటక ఎక్కువగా వుండాలి! ఇల్లరికం వుండాలి!

వాడికి తెలియకుండా సంబంధం సెటిల్ చేయాలి! అల్లాగే చేశాడు. మూటపదకొండో సంబంధం కుదిరింది.

* * *

పెళ్ళిపీటల మీద పెళ్ళికొడుకుని చూసి తెగ ఆశ్చర్యపడ్డారు గ్రామస్థులు! 'ఎంత బాగున్నాడు పెళ్ళి కొడుకు? పైగా డాక్టరట! ఎట్లా ఒప్పుకున్నాడో యీ పల్లె పిల్లని!''

"నాలుగు లక్షలు కట్నం యిచ్చాట్ట! ఇంకా రెట్టింపు డబ్బుంది పురుషోత్తం దగ్గర! ఆ డబ్బును చూసి చేసుకున్నాళ్ళే!'' వ్యాఖ్యానించుకున్నారు వాళ్ళలో వాళ్ళు!

* * *

"సిటీలో వ్యవహారాలన్నీ నెల్లాళ్ళల్లో తేల్చేస్తాను! మీ వూళ్ళోనే ప్రాక్టీసు పెడతా''అన్నాడు అల్లుడు. రెండు నెల్లయినా రాలేదు. స్వయంగా బయల్దేరాడు పురుషోత్తం సిటీకి.

గుమ్మంలో ఎదురయిన కాంతామణి అస్థిపంజరంలా వుంది. పసుపుతాడుతో వుంది. పది జతల గాజులు, మెడ తిరగని, మెడ తిప్పలేని నగలు, వడ్డాణం, వంకీలు, జూంకీలు ఏమయ్యాయి! అడక్కుండానే భోరుమని చెప్పింది కాంతామణి.

"మోసపోయాం నాన్నా! ఆయన డాక్టరుగాదు! పైగా ఆయనతో చాలా కాలం నుంచి అక్రమ సంబంధం వుంది ఓ విధవరాలికి! ఆవిడ కోసమని యీయన పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ కూడా చేయించుకున్నారుట! బంగారమంతా ఒలుచుకుని ఆవిడకే యిచ్చారు!'' మళ్ళీ భోరుమంది.

ఇంతటి ఆకస్మిక పరిణామానికి తట్టుకోలేక విరుచుకుపడ్డాడు. మళ్ళీ లేవలేదు పురుషోత్తం మంచంలో నుండి. ఇంతకూ ఆ పెళ్ళి కొడుకు పేరు చెప్పలేదు మీకు!డి గ్రేట్ ఆనందరావు!

*

### "హాయి..."

"నువ్వలా నడుస్తుంటే జగమంతా హాయిగా, కులాసాగా, తేలికగా అనిపిస్తూందా?''

"అవును గురూ!'' సంతోషంగా చెప్పాడు.

"నీ తప్పేదియ్యా! నీ మతిమరుపుతో చంపేస్తున్నావ్ గదరా? క్రిందికి చూసుకో! నువ్వు పంట్లాం వేసుకోలేదురా!!''



—శ్రీహిత, నేలకొండపల్లి